

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్

వార్తా పత్రిక

విలేకరులు కావలెను

తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన

యువత యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం

న్యూస్ వార్ దిన పత్రిక

నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.

94409 91979

నల్లగొండ | epaper.news war.com | బుధవారం 29, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :36 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



### తెలంగాణలో పెట్రోల్, డీజిల్

## కొరత లేదు: స్టీఫెన్ రవీంద్ర

తెలంగాణలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 70 రోజులకు సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. మంగళవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. భయంతో ప్రజలు అవసరం కంటే ఎక్కువగా పెట్రోల్, డీజిల్‌ను కొనుగోలు చేయడం వల్లే కొన్ని పెట్రోల్ బంకుల వద్ద తాత్కాలికంగా స్టాక్ అయిపోయినట్లు కనిపిస్తోందని ఆయన అన్నారు.

వార్త 2లో

### మా ఫోన్‌లను హ్యాక్ చేస్తున్నారు..

# ఎవరినీ వదలం

- రేవంత్ మూర్ఖత్వం.. హిట్లర్‌ను మించిపోయింది
- బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా
- 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం'
- ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు
- నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారు
- మాజీ మంత్రి హరీశ్ రావు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూర్కత్వం.. హిట్లర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను.. ఇంటి ముందున్న సిసి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా పెడుతున్నారన్నారు. 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం' అని హెచ్చరించారు. మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి మండిపడ్డారు.

వార్త 2లో



## 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సోమవారం లేఖ రాశారు.

2


## పార్లమెంట్‌లో ఏం జరుగుతుందో కేసీఆర్‌కు తెలియడం లేదు: ఎంపీ మల్లు రవి

హైదరాబాద్,

: బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి మరోసారి మండిపడ్డారు. మంగళవారం



హైదరాబాద్‌లో మల్లు రవి విలేకర్లతో మాట్లాడుతూ.. ఫాం హౌస్‌లో ఉండే కేసీఆర్‌కు పార్లమెంట్‌లో ఏం జరుగుతుందో తెలియనట్లు ఉందన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ కేసీఆర్‌కు ఆయన హితవు పలికారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య క్షమాపణలు చెప్పాలని తాము వెంటనే పార్లమెంట్‌లో డిమాండ్ చేశామని ఈ సందర్భంగా మల్లు రవి గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన సూచించారు.



## కేసీఆర్ తెలంగాణకు కర్కోటకుడు, హిట్లర్: ఆది శ్రీనివాస్

వార్త 2లో

### సిక్కింలో ఫుట్‌బాల్ ఆడిన

# ప్రధాని మోదీ..



భారత ప్రధాని నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్ టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు.అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్ టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు.



## మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డికి బెయిల్

మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత మార్చి 14న రాత్రి రోహిత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు.

### అమెరికా యుద్ధం ప్రపంచ శాంతికి

## విఘాతం: బీవీ రాఘవులు



## సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద రోడ్లు ఇరుకుగా ఉన్నాయి: కిషన్ రెడ్డి

హైదరాబాద్:

చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద రోడ్లు ఇరుకుగా ఉన్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆరోపించారు. ఎఫ్ సిఐ గోదాం నుంచి స్టేషన్ వరకు రోడ్డు విస్తరించాలని అన్నారు. చర్లపల్లి రైల్వేస్టేషన్ దగ్గర పార్కింగ్ కోసం భూమిని కోరారు. రైల్వేస్టేషన్ల వద్ద రోడ్ల విస్తరణపై సిఎం రేవంత్ రెడ్డికు కిషన్ రెడ్డి లేఖ రాశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను కేంద్రం కొత్తగా అభివృద్ధి చేస్తోందని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద రోడ్లు ఇరుకుగా ఉన్నాయని తెలియజేశారు. పార్కింగ్ కోసం స్టేషన్ వద్ద సుమారు 5 ఎకరాల భూమి అవసరమని, నీటి కనెక్షన్ కోసం డబ్బులు ఇచ్చినా పని ఇంకా పూర్తి కాలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. ఆల్ఫా హోటల్ నుంచి బస్టాండ్ వరకు రోడ్డు విస్తరణ చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు ఇచ్చినా.. రోడ్డు విస్తరణ పనులు ఇంకా మొదలు కాలేదని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు.



# మా ఫోన్‌లను హ్యాక్ చేస్తున్నారు.. ఎవరినీ వదలం

రేవంత్ మూర్ఖత్వం.. హిట్లర్‌ను మించిపోయిందీ


బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా

'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం'

ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు

నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారు

మాజీ మంత్రి హరీశ్ రావు



సంగారెడ్డి, న్యూస్‌వార్ ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూర్ఖత్వం.. హిట్లర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను.. ఇంటి ముందున్న సిసి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా పెడుతున్నారన్నారు. 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం' అని హెచ్చరించారు. మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు పెడుతోందని ఆరోపించారు. రైతులు, రాష్ట్ర ప్రజల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ఎవరు మాట్లాడితే వాళ్లపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై అక్రమ పోస్టులు పెడుతున్నారని పోలీసులకు క్రిశాంక్ ఫిర్యాదు చేశారని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లపై కేసులు పెట్టాల్సింది పోయి ఫిర్యాదు చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు పెట్టారని మండిపడ్డారు. నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారని ప్రశ్నించారు. బెయిల్ ఇవ్వాల్సిన కేసును పాత కేసులు చూపెట్టి జైల్లో వేశారని ఆరోపించారు. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే కేసు పెడతారా అని మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీశారు.

## తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు: స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 70 రోజులకు సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. మంగళవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. భయంతో ప్రజలు అవసరం కంటే ఎక్కువగా పెట్రోల్, డీజిల్‌ను కొనుగోలు చేయడం వల్లే కొన్ని పెట్రోల్ బంకుల వద్ద తాత్కాలికంగా స్టాక్ అయిపోయినట్లు కనిపిస్తోందని ఆయన అన్నారు. పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టినప్పటికీ, రోజువారీ అమ్మకాల కంటే ఎక్కువగా అమ్మకాలు జరుగుతున్నట్లు మానిటరింగ్‌లో తెలుస్తోందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు.బెంగాల్ ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయన్న భయంతో ప్రజలు అధిక మొత్తంలో ఇంధనం కొనుగోలు చేస్తున్నారని ఆయన చెప్పారు. గత వారం ఇండస్ట్రియల్ డీజిల్ ధరలు పెరగడంతో నష్టాలను తగ్గించుకోవడానికి వ్యాపారులు, వినియోగదారులు డీజిల్‌ను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నట్లు గమనించామని ఆయన తెలిపారు. ఈ సమస్య ఈరోజు రాత్రి వరకు పూర్తిగా పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. ఏపీ సరిహద్దు జిల్లాల్లో పరిస్థితిని నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలి

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సోమవారం లేఖ రాశారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి బీసీ వ్యతిరేక వైఖరిని మార్చుకుని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానం ప్రకారం 42శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. పభుత్వం బీసీలను అణచివేసేందుకు ప్రయత్నించినప్పటికీ పంచాయతీ ఎన్నికలలో 53శాతం, మున్సిపల్‌లో 68 శాతం బీసీలు గెలిచి సత్తా చాటారని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై కోర్టు లో ఉన్న స్టేను ఎత్తివేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను ఆయన కోరారు.

## మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డికి బెయిల్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత మార్చి 14న రాత్రి రోహిత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. వారిలో పైలట్ రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, వ్యాపారవేత్త నమిత్ శర్మ ఉన్నారు. రోహిత్ రెడ్డి తరఫున మాత్రమే న్యాయవాదులు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.బెయిల్ మంజూరు అవడంతో రేపు(ఏప్రిల్ 29) చంచల్‌గూడ జైలు నుంచి రోహిత్ రెడ్డి విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మార్చి 14న మొయినాబాద్ ఫాంహౌస్‌లో దాడులు చేసిన పోలీసులు.. కొకైన్, లిక్కర్ బాటిళ్లు, ఫైర్ ఆర్మ్ స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో పాల్గొన్న 11 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. వారిలో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.. ఒక నెలకు పైగా చంచల్‌గూడ జైలులో ఉన్నారు.

## సిక్కింలో ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని మోదీ..

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

భారత ప్రధాని నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు.అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలు, వీడియోలను ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవడంతో అవి వేగంగా వైరల్ అయ్యాయి. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. 'గ్యాంగ్‌టక్‌లో ఉదయం యువ స్నేహితులతో కలిసి ఫుట్‌బాల్ ఆడడం చాలా ఎనర్జీ



ఇచ్చింది' అని మోదీ పేర్కొన్నారు కాగా, సిక్కింలో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయబోతున్నారు . సిక్కింలో రహదారుల కనెక్టివిటీ, ఆరోగ్యం, టూరిజం, విద్య, నగర అభివృద్ధి సహా వివిధ రంగాల్లో రూ.4,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు.



## కేసీఆర్ తెలంగాణకు కర్కోటకుడు, హిట్లర్: ఆది శ్రీనివాస్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

మాజీ సీఎం కేసీఆర్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణకు కర్కోటకుడు, హిట్లర్ అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ బయటకే రావడం లేదని.. ఆయన సభకు రాకున్నా అసెంబ్లీ నడుస్తోందని తెలిపారు. అనర్హత వేటు పడకుండా ఉండేందుకే కేసీఆర్ అసెంబ్లీకి వస్తున్నారని అన్నారు. కవిత పార్టీకి తెలంగాణలో స్పేస్ లేదన్నారు. అన్న మీద, తండ్రి మీద కోపం తోనే కవిత పార్టీ పెట్టారని విమర్శించారు. కవిత ప్రశ్నలకు కేసీఆర్ సమాధానం చెప్పలేకపోతున్నారని అన్నారు.కవిత చెప్పే నిజాలను కేసీఆర్ ఒప్పుకున్నారని.. ఆమె చెప్పేవి నిజాలు కాబట్టే బీఆర్ఎస్ నేతలు సైలెంట్ అయ్యారని తెలిపారు. పదేండ్ల పాపపు పాలనలో తాను భాగమని కవిత ఒప్పుకున్నారన్నారు. బీఆర్ఎస్ నేతలు ఏ మొహం పెట్టుకుని వరంగల్లో సభ పెడతారని ప్రశ్నించారు. వరంగల్ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రుణమాఫీ చేయలేకపోయామని రైతులకు కేసీఆర్ చెప్పాలన్నారు. రుణమాఫీ చేస్తున్నామని తెలిసే బీఆర్ఎస్ సభలు పెడుతోందంటూ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు.

## అమెరికా యుద్ధం ప్రపంచ శాంతికి విఘాతం: బీవీ రాఘవులు

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

యుద్ధంతో ప్రపంచ మానవాళికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ముప్పు ఉందని సీపీఐ(ఎం )పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. మంగళవారం నల్లగొండ నగరంలోని స్టే ఇన్ హోటల్ లో ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా యుద్ధం ప్రపంచ శాంతికి విఘాతం అనే అంశంపై టీఎస్ యూటీఎఫ్, సీఐటీయూ, పీపుల్స్ ప్రోగ్రెస్ ఫోరం నల్లగొండ ఆధ్వర్యంలో పీపుల్స్ పోగ్రెస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. సెమినార్ ను రాఘవులు ప్రారంభించి మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచ రౌడీలాగా వ్యవహరిస్తూ ప్రపంచ దేశాలపై ఆధిపత్య పెత్తనం సాగించాలని ఆకాంక్షతో వెనిజులా అధ్యక్షుడిని అరెస్టు చేసి నిర్బంధించారన్నారు. ఇరాన్, వెనిజులా దేశాలలో ఉన్న చమురు నిల్వలను ఆధీనంలోకి తెచ్చుకోవాలని ఆరాటంతో యుద్ధం ప్రారంభించారన్నారు. భారతదేశ ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ భావజాలంతో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ అమెరికా చెప్పుచేతల్లో కీలుబొమ్మలాగా వ్యవహరిస్తూ ట్రంప్ ఆదేశాలను పాటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ సూచించిన దగ్గర వ్యాపారం కొనసాగించాలని చెప్పడంతో విశ్వ గురువుగా చెప్పుకునే మోడీ విశ్వ బానిసగా మారిపోయారని అభివర్ణించారు. ప్రపంచ రౌడీలాగా వ్యవహరిస్తున్న ట్రంప్ విధానాలతో ఆర్థిక పరిస్థితులు తారుమారు అవుతున్నాయని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.

## ఇక్కడికి రాగానే మనసు ఎంతో ఉల్లాసంగా మారింది: మోడీ

సిక్కిం: న్యూస్‌వార్ ప్రతినిధి

భారత తూర్పు ప్రాంత స్వర్గం సిక్కిం అని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. బెంగాల్ వాడి వేడి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇక్కడికి వచ్చాను అని అన్నారు. ఈ సందర్భంగా సిక్కింలో మోడీ మీడియాతో మాట్లాడారు. ఇక్కడికి రాగానే మనసు ఎంతో ఉల్లాసంగా మారిపోయిందని, ప్రకృతి ప్రేమికులు సిక్కిం అందాలు చూడకుంటే ఏమీ చూడనట్టేనని తెలియజేశారు. ఆర్కిట్ మ్యూజియం ఎంతో అద్భుతంగా ఉందని కొనియాడారు. ప్రకృతి, సంస్కృతి కలగలిసిన ప్రాంతం సిక్కిం అని దేశవ్యాప్తంగా జనఔషదీ స్టోర్స్ ఏర్పాటు చేశామని మోడీ పేర్కొన్నారు.

## వైజాగ్ లో జి అంటే గూగుల్ అనే శబ్దం మార్మోగబోతోంది: లోకేష్



అమరావతి: న్యూస్‌వార్ ప్రతినిధి

విశాఖ పట్టణం ముఖ చిత్రం ఒక్కరోజు నుంచే మారబోతుందని ఎపి మంత్రి లోకేష్ తెలిపారు. కొత్త చరిత్రకు పునాది వేసిన పవిత్రమైన రోజు అని ఆనాడు అనుకున్న నిర్ణయం ఈనాడు కార్యరూపం దాల్చిందని అన్నారు. విశాఖ: తర్లువాడలో గూగుల్ ఎఐ డేటా సెంటర్ కు భూమిపూజ చేశారు. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. ఎపి అభివృద్ధిలో పాలుపంచుకొంటున్న ప్రతీఒక్కరికీ, ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మొదట ప్రస్తావన జరిగిందని, ఇప్పటివరకు ఒక లెక్క..ఇప్పటి నుంచి మరో లెక్క అని ఇప్పటి నుంచి విశాఖ..డేటా ఎఐ హబ్ గా పిలుచుకోబోతున్నామని ఇక నుంచి గ్లోబల్ ఐటీ మ్యాప్ లో విశాఖ అనే పవిత్ర పట్టణం ఉండబోతుందని లోకేష్ పేర్కొన్నారు. వైజాగ్ లో జి అంటే గూగుల్ అనే శబ్దం మార్మోగబోతోందని ఐదేళ్లలో విధ్వంస పాలన చూశామని అన్నారు. పరిశ్రమలు ఎపికి రావడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయని, ఆ మూడు కారణాలు.. డబుల్ ఇంజిన్ బుల్లెట్ రైలు సర్కార్ అన్నారు. చంద్రబాబు నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో మరిన్ని పెట్టుబడులు రాబోతున్నాయని, డబుల్ ఇంజిన్ సర్కార్ తో ప్రయోజనాలు చూపిస్తున్నామని చెప్పారు. నమో కు కొత్త అర్థం చెబుతున్నానని, నమో అంటే నాయుడు, మోడీ అని అన్నారు. పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టిస్తోందని లోకేష్ కొనియాడారు.

## బుధవారం పదో తరగతి ఫలితాలు విడుదల

హైదరాబాద్:

తెలంగాణ వ్యాప్తంగా బుధవారం మధ్యాహ్నం పదో తరగతి ఫలితాలు విడుదల కానున్నాయి. హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఎస్ఎస్‌సి బోర్డ కార్యాలయంలో ఉన్నతాధికారులు టెన్త్ ఫలితాలను విడుదల చేయనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. మార్కుల మెమోను కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. పరీక్ష ఫలితాల కోసం కింద క్లిక్ చేయండి.



న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# జడ్జీలపై పర్యవేక్షణ ఎవరిది?

ఈ ఆలోచనలకు ప్రేరణనిచ్చే పుస్తకంలోకి వెళ్లే ముందు, దాని గురించి రెండు విషయాలు తప్పక చెప్పాలి. మొదటిది అధికారానికి, వాణిజ్య ప్రయోజనాలకు మీడియా పెద్దఎత్తున లొంగిపోయిన ఈ కాలంలో కూడా ధైర్యవంతమైన జర్నలిజం, రచన భారతదేశంలో ఇంకా సజీవంగానే ఉన్నాయని ఈ పుస్తకం మరోసారి నిరూపిస్తోంది. రెండోది ఈ పుస్తకం మన ఉన్నత న్యాయవ్యవస్థపై కొన్ని ఆందోళనకర ప్రశ్నలను లేవనెత్తుతోంది. అవి ఆరోపణలు లేదా నిరాధార విమర్శలపై ఆధారపడినవి కాదు. ప్రజలకు అందుబాటులో ఉన్న, సులభంగా ధ్రువీకరించగల వాస్తవాల ఆధారంగా నిర్మితమైనవి. రచయిత భారత న్యాయవ్యవస్థలోని లోపాలను, గాయాలను యథాతథంగా పాఠకుల ముందుంచారు. ఆ తరువాత నిర్ణయం తీసుకోవడం పాఠకుడి వివేకానికే వదిలేశారు. ఈ పుస్తకంలోని ప్రధాన వ్యక్తి జస్టిస్ అరుణ్ మిశ్రా. యుపిఎ ప్రభుత్వం ఆయన నియామకాన్ని రెండుసార్లు తిరస్కరించినప్పటికీ, 2014 జులైలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆయనను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించింది. 2020 సెప్టెంబరులో సుప్రీంకోర్టు నుంచి పదవీ విరమణ చేసిన అనంతరం, 2021 జూన్‌లో ఆయనను జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ఛైర్మన్‌గా నియమించారు. అయితే ఆ పదవిలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందలేకపోయారు. పేరుతో పోరు మొదలెట్టి.. బాపూపైనే బాణాలు గురిపెట్టి! మానవ హక్కుల ఉల్లంఘనలపై సమర్థవంతమైన విచారణలు చేపట్టడంలో విఫలమవడం, పోలీసు ఆధారిత విధానాన్ని అనుసరించడం వంటి కారణాలతో, గ్లోబల్ అలయన్స్ ఆఫ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఇన్‌స్టిట్యూషన్స్ (జిఎఎన్‌హెచ్‌ఆర్‌ఐ) తొలిసారిగా ఎన్‌హెచ్‌ఆర్‌సి స్థాయిని 'ఎ' కేటగిరీ నుంచి 'బి' కేటగిరీకి తగ్గించింది. 2025 జనవరిలో ఎన్‌హెచ్‌ఆర్‌సి నుంచి పదవీ విరమణ చేసిన అనంతరం, ఆయనను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) అంబుడ్స్‌మన్, ఎథిక్స్ ఆఫీసర్‌గా నియమించడం ఆశ్చర్యకరంగానూ, వ్యంగ్యాస్పదంగానూ కనిపించిందని రచయిత వ్యాఖ్యానించారు. ఈ పుస్తకంలో జస్టిస్ అరుణ్ మిశ్రా ఇచ్చిన అత్యంత వివాదాస్పదమైన 14 తీర్పులను సూక్ష్మంగా విశ్లేషించారు. ఇలాంటి విశ్లేషణ చేయడానికి మీడియా గానీ, న్యాయవేత్తలు గానీ ఇప్పటివరకు ధైర్యం చేయలేదని రచయిత పేర్కొన్నారు. ప్రతి కేసును పరిశీలించినప్పుడు, ఆయన హైకోర్టుల తీర్పులను నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం, గత తీర్పులు, న్యాయపరమైన సూత్రాలను తన వ్యాఖ్యానాలకు అనుగుణంగా మలచుకోవడం, మానవ హక్కులపట్ల కనీస సానుభూతి చూపకపోవడం, కొన్ని కేసుల్లో ప్రయోజనాల సంఘర్షణ ఉన్నప్పటికీ విచారణనుంచి తప్పుకోకపోవడం వంటి అంశాలు స్పష్టమవుతాయని రచయిత అభిప్రాయపడ్డారు. అంతేకాక, విరుద్ధమైన ఆధారాలు బలంగా ఉన్న సందర్భాల్లో కూడా ప్రభుత్వం, ధనికులు, ప్రభావశీలుల పక్షాన ఆయన తీర్పులు ఇచ్చినట్లు కనిపిస్తుందని పుస్తకం పేర్కొంది. ఈ కేసుల విషయంలో రచయిత చాలా అరుదుగా, లేదంటే అసలు తమ వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తం చేయరు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న స్వీయ నియంత్రణ, కోర్టు ధిక్కార చట్టాలు, మృదువైన విమర్శల వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకున్న కారణంగానే వారు ఈ విధానాన్ని అనుసరించి ఉండవచ్చని భావించవచ్చు. అయితే, ప్రతి అంశాన్ని వారు అత్యంత జాగ్రత్తగా, ఆధారాలు, సూచనలతో సహా పాఠకుల ముందుంచారు. ఆ తరువాత వాటి నుంచి తగిన నిర్ధారణలకు రావడం పాఠకుల వివేకానికే వదిలేశారు. అయితే, ఎక్కువ సందర్భాల్లో వచ్చే నిర్ణయాలు జస్టిస్ మిశ్రాకు అనుకూలంగా ఉండవని పుస్తకం సూచిస్తోంది. ఈ పుస్తక సమీక్షలో ప్రతీ కేసును విడివిడిగా చర్చించడం సాధ్యం కాకపోయినా, వాటన్నింటిలోనూ కనిపించే కొన్ని సాధారణ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. అవే ఈ పుస్తక శీర్షికను సమర్థించేలా ఉంటాయని రచయిత పేర్కొన్నారు. ప్రతి కేసులోనూ ప్రభుత్వం లేదా దర్యాప్తు సంస్థల వాదనలకు అనుకూలంగా వ్యవహరించే జస్టిస్ మిశ్రా ధోరణి ముందుగా గమనించదగిన అంశమని పుస్తకం చెబుతోంది. పండితుడు, సామాజిక కార్యకర్త గౌతమ్ నవలఖాను ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) ఢిల్లీ పరిధి నుంచి తరలించేందుకు అనుమతించారని, ఫలితంగా ఆయనకు మరికొన్ని సంవత్సరాలపాటు బెయిల్ లభించకుండా పోయిందని వివరించారు. అలాగే, గుజరాత్ కేడర్‌కు చెందిన ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్ కేసులో కూడా ఇదే ధోరణి కనిపించిందని పుస్తకం పేర్కొంది. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించిన సమావేశానికి సంబంధించిన వివరాలను బయటపెట్టడం, అలాగే మాజీ గుజరాత్ హోంమంత్రి హరేన్ పాండ్యా హత్యపై తాను సిద్ధం చేసిన నివేదికను ఉపసంహరించుకోవాలని మోడీ, అమిత్ షా ఒత్తిడి తెచ్చారని ఆరోపించడం వల్ల భట్ అధికార వర్గాల ఆగ్రహానికి గురయ్యారని రచయిత గుర్తుచేశారు. గుజరాత్ అల్లర్లపై మళ్లీ ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్‌ఐటి)తో విచారణ జరపాలని కోరుతూ సంజీవ్ భట్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ మిశ్రా విచారించారని, చివరకు ప్రభుత్వ వాదనలపైనే పూర్తి విశ్వాసం ఉంచుతూ దానిని తిరస్కరించారని పుస్తకం చెబుతోంది. ఈ సందర్భంగా భట్‌పై కోర్టును తప్పుదారి పట్టించారని, వాస్తవాలను దాచిపెట్టి తప్పుడు అభిప్రాయాలను సృష్టించారని, 'శుభ్రమైన చేతులతో కోర్టును ఆశ్రయించలేదని' జస్టిస్ మిశ్రా వ్యాఖ్యానించినట్లు రచయిత పేర్కొన్నారు. ఈ తీర్పు సంజీవ్ భట్ భవితవ్యాన్ని ప్రభావితం చేసిన కీలక మలుపుగా మారిందని రచయిత అభిప్రాయపడ్డారు. ఆ తరువాత సంజీవ్ భట్ మరో పాత కేసులో దోషిగా తేలి ప్రస్తుతం జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. ఆయన దాఖలు చేసిన అప్పీల్ గుజరాత్ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. అయితే దానికి ఎంత ప్రాధాన్యం ఉంటుందన్న ప్రశ్నను ఈ పుస్తకం పాఠకుల ముందుంచుతోంది. జస్టిస్ మిశ్రా నిజంగా సత్యాన్వేషణకోసం లేదా న్యాయంకోసం ఆసక్తి చూపించారా అనే సందేహం ఈ పుస్తకం పాఠకుల్లో కలిగిస్తుందని రచయిత పేర్కొన్నారు. తన సహచర న్యాయమూర్తి అనుమానాస్పద మరణంపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపడానికి జస్టిస్ మిశ్రా అనుమతించకపోవడం ఆశ్చర్యకరమని పుస్తకం వ్యాఖ్యానిస్తోంది. అప్పట్లో జడ్జి లోయా విచారిస్తున్న కేసులో ప్రస్తుత కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై హత్య లేదా నకిలీ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన ఆరోపణలు ఉన్నాయని గుర్తుచేస్తోంది. సహారా– బిర్లా లంచాల కేసులో కూడా, లంచాల చెల్లింపుల వివరాలు ఉన్న చేతిరాత పత్రాన్ని సాక్ష్యంగా అంగీకరించేందుకు జస్టిస్ మిశ్రా నిరాకరించారని రచయిత పేర్కొన్నారు. ఆ పత్రంలో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీకి కూడా చెల్లింపులు జరిగినట్లు ఆరోపణలు నమోదై ఉన్నాయని వివరించారు. అయితే, ఆ పత్రాలు 'డైరీ' నిర్వచనానికి సరిపోవని సాంకేతిక కారణంతో ఆయన వాటిని తిరస్కరించారని పుస్తకం చెబుతోంది. చెల్లింపుల వివరాలు విడి కాగితాలపై ఉన్నాయని, వాటికి స్పైరల్ లేదా శాశ్వత బైండింగ్ లేకపోవడంతో వాటిని చట్టబద్ధ సాక్ష్యాలుగా పరిగణించలేమని జస్టిస్ మిశ్రా తీర్పు ఇచ్చినట్లు పేర్కొంది. ఈ కీలక ఆధారం లేకపోవడంతో కేసు సహజంగానే బలహీనపడిపోయిందని రచయిత అభిప్రాయపడ్డారు. రూపొందించిన అటవీ హక్కుల చట్టం (ఎఫ్‌ఆర్‌ఎ) రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ వచ్చిన కేసులో కూడా, సంబంధిత రాజ్యాంగ అంశాలను పరిశీలించకుండా జస్టిస్ అరుణ్ మిశ్రా రెండో విచారణకే లక్షలాది ఆదివాసీలను ఖాళీ చేయించాలని ఆదేశించారని పుస్తకం పేర్కొంది. వారి హక్కుల దరఖాస్తులు చట్టపరంగా సక్రమంగా పరిశీలించబడ్డాయా లేదా అన్న విషయాన్ని కూడా నిర్ధారించలేదని విమర్శించింది. తరువాత ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని కోర్టును పునర్విచారణ కోరిన తరువాత మాత్రమే, 2020లో జస్టిస్ మిశ్రా తన ఆదేశాలపై స్వయంగా నిలుపుదల విధించారని రచయిత పేర్కొన్నారు. ఆ కేసు ఇప్పటికీ తుది నిర్ణయానికి రాలేదని గుర్తుచేశారు. తన అధికారాన్ని గట్టి ఆయుధంలా వినియోగిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడటంలో మాజీ ప్రధాన న్యాయమూర్తుల నలుగురి పాత్రపై ప్రముఖ న్యాయవాది, కార్యకర్త ప్రశాంత్ భూషణ్ చేసిన రెండు ట్వీట్లను జస్టిస్ మిశ్రా స్వయంచాలకంగా విచారణకు తీసుకున్నారని పుస్తకం చెబుతోంది. అనంతరం ఆయనను కోర్టు ధిక్కారానికి దోషిగా తేల్చారని పేర్కొంది. భారత అటార్నీ జనరల్‌తోపాటు అనేక మంది ప్రముఖ న్యాయవేత్తలు, పౌర సమాజ ప్రతినిధులు వ్యతిరేక అభిప్రాయం వ్యక్తం చేసినప్పటికీ ఈ తీర్పు వెలువడిందని రచయిత గుర్తుచేశారు. ఈ తీర్పువల్ల స్వేచ్ఛా భావ ప్రకటనకు రక్షకుడిగా ఉన్న సుప్రీంకోర్టు ప్రతిష్ఠకు గట్టి దెబ్బ తగిలిందని పుస్తకం వ్యాఖ్యానించింది.

# హ్యూమన్ ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన

## సోషల్ మీడియా ద్వారా యువత టార్గెట్

## మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ

**విజయవాడ,**

ఆంధ్రప్రదేశ్‌లో మనుషుల అక్రమ రవాణా పై అవగాహన పెంచేందుకు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కీలక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో శైలజ నేతృత్వంలో రైల్వే పోలీసులతో కలిసి విజయవాడలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు, గుర్తింపు విధానాలపై కూడా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నామని, ముఖ్యంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాయపాటి శైలజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడుకు చెందిన పీఎం నాయక్ హాజరయ్యారని పేర్కొన్నారు. ట్రాఫికింగ్ అంటే.. ఒకే రకమైన నేరం కాదని, ఇది అనేక రూపాల్లో జరుగుతుందని రాయపాటి శైలజ వ్యాఖ్యానించారు. విద్యార్థులను విదేశాలకు పంపిస్తామని చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. పలు మార్గాల్లో ట్రాఫికింగ్ జరుగుతుంతోందని వెల్లడించారు. ముఖ్యంగా, బాధితులను గుర్తించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ట్రాఫికింగ్ మాఫియా తమ విధానాలను మార్చుకుంటున్నాయని, సోషల్ మీడియా ద్వారా కూడా యువతను టార్గెట్ చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా బీటెక్ చదువుతున్న విద్యార్థులను విదేశాలకు తీసుకెళ్లి, వారిని సైబర్ నేరాల్లో పాల్గొనేలా చేస్తున్నారన్నారు. ఇది సాధారణంగా కనిపించని కొత్త రకం ట్రాఫికింగ్ అని, దీనిపై ప్రత్యేక అవగాహన అవసరమని తెలిపారు. ట్రాఫికింగ్ బాధితులను గుర్తించడం మాత్రమే కాకుండా, వారిని సైకలాజికల్‌గా ఎలా డీల్ చేయాలో కూడా ఈ కార్యక్రమంలో వివరించామని రాయపాటి శైలజ పేర్కొన్నారు. బాధితులు మానసికంగా చాలా ఒత్తిడిలో ఉంటారని, అందుకే వారికి సహాయం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు టెక్నాలజీని కూడా ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా విశాఖపట్నంలో రోబోటిక్ సిస్టమ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది భవిష్యత్తులో ట్రాఫికింగ్‌ను అరికట్టడంలో కీలక పాత్ర పోషించవచ్చని అభిప్రాయపడ్డారు. కేవలం పోలీసులు మాత్రమే కాదు, ప్రతి ఒక్కరూ కూడా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని.. సోషల్ మీడియాలో అపరిచితులతో సంబంధాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటే ట్రాఫికింగ్‌ను తగ్గించవచ్చని చెప్పారు. గతంతో పోలిస్తే ట్రాఫికింగ్ కేసులు కొంతవరకు తగ్గాయని వివరించారు. అయితే, కొత్త పద్ధతులు వెలుగులోకి వస్తున్నందున నిరంతర అవగాహన అవసరమని రాయపాటి శైలజ స్పష్టం చేశారు.



# స్నేహితుల మధ్య గొడవ

**౧అనంతపురం,**

అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో ఆదివారం రాత్రి ఒక చిన్న వివాదం పెను విషాదానికి దారితీసింది. కేవలం బైక్ తాళం విషయంలో మొదలైన వాగ్వాదం, ఓ యువకుడి ప్రాణాలను తీసింది. స్నేహితుల మధ్య జరిగిన ఈ ఘర్షణ స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి తాడిపత్రి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడిపత్రి పట్టణంలోని బంకమట్టి కాలనీకి చెందిన దూదేకుల అబ్దుల్లా, భాష, గౌస్, కార్తీక్‌లు ప్రాణస్నేహితులు. రోజూ వీరంతా కలిసి సరదాగా గడిపేవారు. ఆదివారం రాత్రి వీరి మధ్య ఓ చిన్న విషయంలో మనస్పర్థలు వచ్చాయి. అబ్దుల్లాకు చెందిన బైక్ తాళంచెవిని అతని స్నేహితులు కింద పడవేశారు. ఈ చిన్న విషయంలో అబ్దుల్లాకు ఆయన స్నేహితులైన కార్తీక్, గౌస్‌ల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం మొదలైంది. ఒకరినొకరు దూషించుకోవడంతో గొడవ ముదిరింది. మాట మాట పెరగడంతో ఆవేశానికి లోనైన గౌస్, కార్తీక్‌లు అబ్దుల్లాపై అమానుషంగా ప్రవర్తించారు. విచక్షణ కోల్పోయి పక్కనే ఉన్న పదునైన నాపరాళ్లను తీసుకుని అబ్దుల్లాపై దాడికి దిగారు. ఈ దాడిలో తల, ఇతర భాగాల్లో బలమైన గాయాలు కావడంతో అబ్దుల్లా తీవ్ర రక్తస్రావానికి గురయ్యాడు. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో అబ్దుల్లా అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న తాడిపత్రి పట్టణ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. హత్యకు పాల్పడిన గౌస్, కార్తీక్‌లను పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, హత్యకు గల పూర్తి కారణాలు, ఆ సమయంలో అక్కడ ఉన్న ఇతర వ్యక్తుల పాత్రపై పోలీసులు సమగ్ర విచారణ జరుపుతున్నారు. అబ్దుల్లా మరణంతో బంకమట్టి కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి. బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# చంద్రబాబు ఆదేశాలతో కదిలిన అధికారులు

## బంకుల్లోకి చేరుతున్న పెట్రో, డీజిల్

## రవాణా వ్యవస్థకు ఆటంకం రావద్దన్న మంత్రి

**అమరావతి,**

ఇంధన సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు అప్రమత్తమయ్యారు. గత నాలుగు రోజుల నుంచి నందిగామలో డీజిల్, పెట్రోల్ లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీఎం ఆదేశాలతో నందిగామలో పలు బంకులకు పెట్రోల్, డీజిల్ చేరింది. పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు భారీగా క్యూ కట్టారు. సోమవారం సాయంత్రానికి అన్ని బంకులకు పెట్రోల్, డీజిల్ చేరుతుందని అధికారులు స్పష్టం చేశారు. పెట్రోల్ బంక్ నుంచే అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇంధన సమస్యతో రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. క్యానుల్లో కొట్టాలంటే వీఆర్వో దగ్గర లెటర్ తీసుకోవాలని అధికారులు తెలిపారు. తమను పట్టించుకోవట్లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికిప్పుడు వీఆర్వో లెటర్ కావాలంటే అది తీసుకువచ్చి ఎప్పుడు కొట్టించుకోవాలని రైతన్నలు ప్రశ్నించారు. పెట్రోల్, డీజిల్ సరఫరాలో తాత్కాలిక అంతరాయాలు ఉన్నప్పటికీ రవాణా సేవలు ఆగకూడదని అధికారులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. రవాణా సంస్థలు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశర చేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రవాణా సంస్థలు తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. పెట్రోల్, డీజిల్ సరఫరాలో తాత్కాలిక అంతరాయాలు ఉన్నప్పటికీ, ప్రయాణికుల సేవల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బస్సులు, ఇతర రవాణా సేవలు నిరంతరంగా కొనసాగించాలని వ్యాఖ్యానించారు. రవాణా సంస్థలు, ప్రైవేట్ ఆపరేటర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వల్ల ప్రయాణికులకు అసౌకర్యం కలిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఆందోళన చెందకుండా తమకు సహకరించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు.

# పెట్రో కొరతపై సిఎం అత్యవసర సమీక్ష

## తక్షణం సమస్యను పరిష్కరించాలని ఆదేశం

## పెట్రో డీలర్లతో మాట్లాడిన అధికారులు

**అమరావతి,**

రాష్ట్రంలో ఇంధన కొరతతో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూసివేత అంశంపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల్లో పరిస్థితులు, వాహనదారులు, రైతుల ఇబ్బందులపై అధికారులతో సీఎం మాట్లాడారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎస్ సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశించారు. పెట్రోల్ బంకుల యజమానులు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. సీఎం ఆదేశాలతో వెంటనే స్పందించిన అధికారులు.. ఇంధన సరఫరాపై పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్‌తో ఫోన్‌లో చర్చలు జరిపారు. తక్షణం స్టాక్ లేని బంకుల వివరాలు అందించాలని అధికారులు ఆదేశించారు. దీంతో జిల్లాల అధ్యక్షులకు రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ సమాచారం పంపించింది. స్టాక్ సమస్య ఉంటే తక్షణం టోల్‌ఫ్రీ నం.1967కు కాల్ చేయాలని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సూచించారు. టోల్‌ఫ్రీకి ఫోన్ చేసి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏప్రిల్ కంటే పదిశాతం అదనపు సరఫరాకు ఆయిల్ కంపెనీలు అంగీకారం తెలిపాయి. పెట్రోల్ డీలర్ల నుంచి ఏపీఎఫ్‌పీటీ అధ్యక్షుడు రావి గోపాలకృష్ణ వివరాలు సేకరిస్తున్నారు. ఆయిల్ కంపెనీల సరఫరా తీరుపై క్షేత్రస్థాయి నివేదిక సమర్పణకు చర్యలు చేపట్టారు. పౌరసరఫరాలశాఖ కమిషనర్‌కు నివేదిక సమర్పించేందుకు అసోసియేషన్ ప్రతినిధులు కసరత్తు చేస్తున్నారు.

# బెంగాల్లో ఇక అధికారం బిజెపిదే

## చొరబాట్లను పూర్తిగా నిరోధిస్తాం

## ఎన్నికల ప్రచారంలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు

**కోల్‌కతా**

):పశ్చిమ బెంగాల్‌లో ఈసారి అధికారం భాజపాదేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పోలింగ్ ముగుస్తున్న తరుణంలో బెంగాల్‌లో తాము పూర్తి మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం రాగానే చొరబాట్లను పూర్తిగా కట్టడి చేస్తామని అన్నారు. ఇంతకాలం మమతా బెనర్జీ చొనబాట్లను ప్రోత్సహిస్తూ దేశ బవిష్యత్‌కు సవాల్ విసిరారని మండిపడ్డారు. హుగ్లీ జిల్లాలోని బాలాగఢ్‌లో ఏర్పాటు చేసిన రెండో విడత ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. మే 5న దీదీ ఆట ముగుస్తుంది. భాజపా ప్రభుత్వం పూర్తి మెజార్టీతో ఏర్పాటవుతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, భద్రతకు చొరబాటుదారులు హాని కలిగిస్తున్నారు. బెంగాల్ యువత ఉద్యోగాలు, పేదల రేషన్‌ను దోపిడీ చేయడంతో పాటు దేశ భద్రతను దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఏప్రిల్ 29న (రెండో విడత ఎన్నికల్లో) కమలం గుర్తుపై ఓటేయండి. ఇది మీరు కేవలం ఎవరో ఒకరిని ఎమ్మెల్యేని చేసేందుకో, భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికో కాదు.. చొరబాటుదారుల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించడానికి. ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక బెంగాల్‌లోకి ఎవరూ చొరబడలేరు. ఇప్పటికే అక్రమ వలసదారులను భాజపా బయటకు పంపిస్తోందని అన్నారు. మరోవైపు, బెంగాల్‌లో జరుగుతున్న తొలి విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 3గంటల సమయానికి 78.77శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో ఈ రోజు ఉదయం 7గంటలకు పోలింగ్ మొదలైన విషయం తెలిసిందే. చివరి వార్తలు అందేసరికి బెంగాల్లో 79శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలుస్తోంది.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# వైభవంగా ముగిసిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు





న్యూస్ వార్ నాంపల్లి ప్రతినిధి :

మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణతోపాటు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఆద్యంతం ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ వార్షికోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు, వార్షికోత్సవానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్, ఆలంపల్లి ఆనంద్, సంగేపు పరంధాములు,గుర్రం శ్రీరాములు, భరతయ్య, సంగేపు గణేష్, గుర్రం గణేష్, కర్నాటి విజయ్,గోలి కృష్ణ, శిరందాసు లక్ష్మణ్,కర్నాటి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## టీనేజీ ప్రెగ్నెన్సీ గురించి అవగాహన కల్పించిన ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి అరుణకుమారి.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం కిషోర్ బాలికల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లెందు ఎంఈఓ మాచర్ల ఉమాశంకర్,ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ డాక్టర్ అరుణ కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇల్లందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ టీనేజ్ ప్రెగ్నెన్సీ గురించి, బాల్య వివాహాల గురించి, చట్టాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అర్చన, ఆర్ బి ఎస్ కే డాక్టర్, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం ఆశ, తల్లులు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు రెండు పడక గదుల ఇండ్లు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ లో గల రెండు పడక గదుల ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నిరుపేదలకు గూడు కనిపించే ఉద్దేశంతో చేపట్టిన రెండు పడక గదుల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు అందించడం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇండ్లు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల రెండు పడక గదుల ఇండ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నిరుపేదలకు గూడు కనిపించే ఉద్దేశంతో చేపట్టిన రెండు పడక గదుల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు అందించడం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మన కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి కార్యాలయ రికార్డులు, దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో



అందిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అధికారులకు



సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు రెడ్ క్రాస్ సంస్థల సహకారంతో సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ ఏర్పాటు



గద్వాల్ పట్టణంలో వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, మహిళ, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు రెడ్ క్రాస్ సంస్థల సహకారంతో సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రం గద్వాల్ పట్టణంలోని రెండవ రైల్వే గేట్ సమీపంలో ఉన్న పాత సాయుధ దళాల కార్యాలయ ప్రాంగణంలో, పంచాయతీరాజ్ ఇంజనీర్ కార్యాలయం పక్కన ప్రారంభించబడినట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రం ప్రతిరోజు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు పనిచేస్తుంది. ఆదివారాలు మరియు ప్రభుత్వ సెలవు దినాలలో మూసివేయబడుతుంది. ఈ కేంద్రంలో వృద్ధులకు మధ్యాహ్న భోజనం, సాయంత్రం టీ మరియు అల్పాహార సౌకర్యాలు కల్పించబడతాయి. అదేవిధంగా, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ప్రాథమిక సంరక్షణ, ఆరోగ్య సేవలు మరియు సామాజిక మద్దతు అందించబడుతుంది. వృద్ధుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం. ఇంకా టీవీ, వార్తాపత్రికలు, ఇండోర్ గేమ్స్ మరియు తోటి వృద్ధులతో సమయం గడపడానికి సామాజిక కార్యక్రమాలు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. వృద్ధాప్యంలో ఒంటరితనాన్ని తగ్గించడంలో ఈ కేంద్రం ముఖ్య పాత్ర పోషించనుంది. 60 సంవత్సరాలు పైబడిన మహిళలు మరియు పురుషులు తమ ఆధార్ కార్డు మరియు మొబైల్ నంబర్ సమర్పించి ఈ కేంద్రంలో నమోదు చేసుకోవచ్చు. అర్హులైన వృద్ధులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు: 9949463238 ను సంప్రదించగలరు.

## నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి.



అభ్యర్థులు హాల్ టికెట్ లోని సూచనలను పక్కాగా పాటించాలిసంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. నీట్ పరీక్షను ఎలాంటి చిన్న తప్పిదం కూడా లేకుండా జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. మే 3వ తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షకు సంబంధించి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 936 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలో నీట్ నిర్వహించే నాలుగు పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, గతేడాది మాదిరే పరీక్షలను సజావుగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ లోనీ నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా పరీక్ష రాసేందుకు రావాలని సూచించారు. ఆయా కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి విధిగా గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి కేంద్రంలో సిఎస్, అబ్జర్వర్లు, ఇతర సిబ్బందితోపాటు తహసిల్దార్ స్థాయి అధికారులు, ఎస్సై, ఒక గన్మెన్, నలుగురు కానిస్టేబుల్స్ తో కూడిన పోలీసులు విధులు నిర్వహించాలన్నారు. ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో ఆపరేషన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం, సీసీ కెమెరాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, తదితర అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ఆర్టీసీ తరపున సకాలంలో బస్సులను నడపాలన్నారు. దివ్యాంగ అభ్యర్థులకై అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రాథమిక వైద్యం, అంబులెన్స్, ఫైర్ వాహనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన నీట్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పీ శంకర్, ఆర్డీవో శ్రీనివాసరావు, నీట్ సిటీ కోఆర్డినేటర్ దేవేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వ్యాపార నిర్ణయాల్లో ఏఐ-ఎంఎల్ వినియోగంపై గీతంలో కార్యశాల

### మే 25 నుంచి 29 వరకు ఐదు రోజుల ఆన్‌లైన్ ఎండీపీ

### అధ్యాపకులకు ఆచరణాత్మక శిక్షణ

### డేటా ఆధారిత నిర్ణయాలపై దృష్టి

గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో వ్యాపార నిర్ణయం తీసుకోవడం కోసం కృత్రిమ మేధస్సు (ఏఐ) యంత్ర అభ్యాసం (ఎంఎల్)"పై ఐదు రోజుల ఆన్‌లైన్ ఆచరణాత్మక కార్యశాల (ఎండీపీ)ను మే 25 నుంచి 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఆధునిక వ్యాపార నిర్ణయాల్లో ఏఐ, ఎంఎల్ ప్రాధాన్యాన్ని పాల్గొనేవారికి పరిచయం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. వినియోగదారుల ఆకర్షణ, డిమాండ్ అంచనా, నష్టాల విశ్లేషణ,మార్కెటింగ్ వ్యూహాల రూపకల్పన వంటి అంశాల్లో డేటా ఆధారిత నిర్ణయాలకు ఈ సాంకేతికతలు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యశాల ప్రధానంగా నిర్వహణ, వాణిజ్యం, ఆర్థిక శాస్త్రం, కంప్యూటర్ అప్లికేషన్లు, ఇంజనీరింగ్ విభాగాల అధ్యాపకుల కోసం రూపొందించబడింది. సాంకేతిక అంశాలకే పరిమితం కాకుండా వ్యాపార వినియోగ ఉదాహరణలు,ఆచరణాత్మక ప్రదర్శనలు, నమూనా ఉత్పత్తి వివరణపై దృష్టి సారిస్తుందని తెలిపారు. బిజినెస్ అనలిటిక్స్, డేటా సైన్స్, ఏఐ-ఎంఎల్ రంగాల్లో అనుభవం కలిగిన డాక్టర్ ఎం. కామాక్షయ్య ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించనున్నారు. పర్యవేక్షిత, పర్యవేక్షించని అభ్యాసం, సిఫారసు వ్యవస్థలు, సమిష్టి నమూనాలు వంటి అంశాలను వివరించనున్నారని తెలిపారు. కార్యశాల ముగిసే సమయానికి పాల్గొనేవారు ఏఐ-ఎంఎల్ పద్ధతులపై అవగాహనతో పాటు వాటిని వ్యాపార సమస్యలకు అన్వయించుకునే సామర్థ్యాన్ని పొందుతారని నిర్వాహకులు తెలిపారు. పాల్గొనదలచిన వారు తమ పేర్ల నమోదు, రుసుము వివరాల కోసం యిజూఖిబశ్రీఏస్త్రఖ్ఖి.వఎబ కు ఈ-మెయిల్ చేయాలని లేదా డాక్టర్ జోసెఫ్ పాల్‌ను సంప్రదించాలని సూచించారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,